కాంగ్రెస్ ఎన్నికల సమావేశం కోసం పెండ్లి భరాత్ బంద్

పెండ్లి వారిని పంపిస్తున్న పోలీసులు

చెన్నూర్, ఫిబ్రవరి 21 : కాంగ్రెస్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార సమావేశం కోసం ఓ పెండ్లి భరాత్‌ను నిలిపి వేసిన ఘటన శుక్రవారం మంచిర్యాల జిల్లా చెన్నూర్‌లో జరిగింది. పట్టణ సమీపంలోని ఎంఆర్ఆర్ గార్డెన్‌లో శుక్రవారం రాత్రి కాంగ్రెస్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిమిత్తం సమావేశం నిర్వహించగా, ఎంపీ వంశీకృష్ణ, ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామితో పాటు కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్‌రెడ్డి హాజరయ్యారు. మధ్యాహ్నం ఈ ఎంఆర్ఆర్ గార్డెన్‌లోనే వివాహం జరిగింది. అప్పగింతల కార్యక్రమం అనంతరం గార్డెన్ ముందు ప్రధాన రహదారిపై భరాత్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా, అప్పుడే అదే గార్డెన్‌లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం ప్రారంభం కావడంతో భరాత్(డీజే సౌండ్)తో అంతరాయం కలుగుతుందని పోలీసులు పెండ్లి వారిని పంపించేందుకు ప్రయత్నించారు. పోలీసులకు, పెండ్లి వారికి వాగ్వాదం జరిగింది. అయినా వారిని అక్కడి నుంచి పంపించారు.

అందరూ ఆధార్‌కార్డు కలిగి ఉండాలి

నస్పూర్, ఫిబ్రవరి 21 : మంచిర్యాల జిల్లాలో ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డు కలిగి ఉండాలని, ఆ దిశగా అధికారులు చర్యలు చేపట్టాలని యూఐడీఏఐ (ఆధార్) డిప్యూటీ డైరెక్టర్ చైతన్య రెడ్డి సూచించారు. కలెక్టరేట్‌లో శుక్రవారం వర్చువల్ విధానం ద్వారా కలెక్టర్ కుమార్ దీపక్, డీసీపీ భాస్కర్, అదనపు కలెక్టర్ మోతీలాల్‌తో కలిసి ఆధార్ మానిటరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. జనవరి 2025 నాటికి 15,953 మంది 5 ఏళ్ల లోపు పిల్లలు, 99,769 మంది 5 నుంచి 18 ఏళ్లలోపు బాలబాలికలు, 5,08,373 మంది 18 ఏళ్లపై బడిన వారికి ఆధార్‌కార్డు జనరేట్ చేసినటుల వెల్లడించారు. అలాగే దవాఖానల్లో పిల్లలకు టీకాలు వేసే సందర్భంలో ఆధార్ కిట్ ద్వారా ఎన్‌రోల్‌మెంట్‌ను ప్రోత్సహించాలన్నారు. మీ సేవ కేంద్రాల్లో జనన ధృవీకరణ పత్రం జారీ సమయంలోనే ఆధార్ నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా వీడ్కోలు కార్యక్రమం

హాజీపూర్, ఫిబ్రవరి 21 : పట్టణంలోని మంచిర్యాల గార్డెన్స్‌లో శుక్రవారం ఎస్ఆర్ఆర్ జూనియర్ కళాశాల మొదటి సంవత్సరం విద్యార్థులు ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. డీఐఈవో అంజయ్య, ఎంవీఐ కాసిం హాజరై, మాట్లాడారు. విద్యార్థులు ప్రణాళికాద్ధంగా చదువుకొని ఉన్నతస్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ పెట్టెం మల్లేశ్, ప్రిన్సిపాల్, అధ్యాపకులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బెజ్జూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో..

బెజ్జూర్, ఫిబ్రవరి 21 : బెజ్జూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఎంఈవో, హెచ్ఎం సునిత పాల్గొని, విద్యార్థుల గురించి మాట్లాడారు. అనంతరం హెచ్ఎంతో పాటు, ఉపాధ్యాయులను విద్యార్థులు సత్కరించారు. విద్యార్థులు నృత్య ప్రదర్శనలతో అలరించారు.

వ్యసనాలకు దూరంగా ఉండాలి

హాజీపూర్, ఫిబ్రవరి 21 : విద్యార్థులు వ్యసనాలకు దూరంగా ఉంటూ ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని ఎదగాలని సీనియర్ సివిల్ జడ్జి అర్చితా మారం రెడ్డి అన్నారు. మండలంలోని దొనబండ ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన 'పదోతరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాలంటే ఎలా చదువాలి' అనే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. పదోతరగతి పరీక్షల సమయం దగ్గర పడుతున్నదని, విద్యార్థులు వ్యసనాలకు దూరంగా ఉంటూ పద్ధతి ప్రకారం టైం టేబుల్ తయారు చేసుకొని చదువుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు స్టడీ మెటీరీయల్ అందజేశారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాధితులా ఆంజనేయులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు హన్మండ్లు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సింగరేణిలో ఏప్రిల్ 1 నుంచి పేపర్‌లెస్ సేవలు

సీసీసీ నస్పూర్, ఫిబ్రవరి 21 : సింగరేణిలో ఏప్రిల్ 1 నుంచి పెపర్‌లెస్ సేవలు అందుబాటులోకి రానున్నాయని శ్రీరాంపూర్ జీఎం శ్రీనివాస్ తెలిపారు. సీసీసీ సింగరేణి అతిథి గృహంలోని సమావేశ మందిరంలో శుక్రవారం సాప్‌లో ఫైల్ లైఫ్ సైకిల్ మేనేజ్‌మెంట్(ఎఫ్ఎల్ఎం)పై శ్రీరాంపూర్ ఏరియా అధికారులకు ఐటీ డీజీఎం హరిప్రసాద్, ఐటీ మేనేజర్ కిరణ్‌కుమార్, సీనియర్ ప్రోగ్రామర్ శంకర్, ట్రైనీ ప్రోగ్రామర్ రమ్య బృందం ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. జీఎం శ్రీనివాస్ మాట్లాడుతూ.. పేపర్‌లెస్ సేవలు అందిస్తున్న టెక్నాలజీని చాలా ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు వినియోగిస్తున్నాయన్నారు. సింగరేణిలో సాప్‌ని వినియోగించుకొని చాలా వరకు పనులను సులభతరం, ఖచ్చితత్వంగా చేయడం జరుగుతుందన్నారు. పాలి టెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, బెల్లంపల్లి రీజియన్ క్వాలిటీ జీఎం సుశాంత సహా, ఎస్‌వోటూ జీఎం సత్యనారాయణ, ఓసీపీ పీవో శ్రీనివాస్, ఫైనాన్స్ ఏజీఎం మురళీధర్, సివిల్ క్వాలిటీ ఏజీఎం నవీన్, డీజీఎంలు అరవిందరావు, చిరంజీవులు, ఆనంద్‌కుమార్, చంద్రలింగం, మల్లయ్య, ఏజెంట్ శ్రీధర్, డీవైసీఎంవో డాక్టర్ రమేశ్‌బాబు, లా అధికారి శిరీష రెడ్డి, ఎస్టేట్స్ అధికారి వరలక్ష్మి, అకౌంట్స్ మేనేజర్ నాగలక్ష్మి పాల్గొన్నారు.

ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌పై చర్యలు తీసుకోవాలి

ఆసిఫాబాద్ టౌన్, ఫిబ్రవరి 21 : జిల్లా కేంద్రంలో స్థానికంగా ఉండకుండా హోటళ్లు, బేకరీ తదితర దుకాణాల్లో పర్యవేక్షణ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌పై చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్, ఆదివాసీ సంఘం నాయకుడు కోట శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా కేంద్రంలో కిరాణా దుకాణాలు, హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, స్వీట్ హౌస్‌లు, బేకరీల్లో నిర్వాహకులు ఇష్టారాజ్యంగా నాసిరకమైన తిను బండరాలు, సరుకులు, పాడైపోయిన వస్తువులు అమ్ముతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నా సంబంధిత ఫుడ్ ఇన్‌స్పెక్టర్ పట్టించుకోకపోవడం దారుణమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఇంటి పన్ను వసూలుకు వినూత్న ప్రచారం

తాండూర్, ఫిబ్రవరి 21 : యేటా మార్చి నెలాఖరు వరకు చేపట్టే ఇంటి పన్ను వసూళ్లలో వేగం పెంచేందుకు అధికారులు వినూత్న తరహాలో ప్రచారం చేస్తున్నారు. తాండూర్ జేపీ స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీవో శ్రీనివాస్, పంచాయతీ సిబ్బంది శుక్రవారం గ్రామాల్లో పర్యటిస్తూ డప్పు చాటింపు చేస్తూ ప్రచారం చేశారు. ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఇంటింటికీ వెళ్లి, బకాయిలు వసూలు చేస్తున్నామని వివరించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పెండింగ్ బకాయిదారుల వివరాల జాబితాను రూపొందించేందుకు తగిన కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. మార్చి నెలాఖరు వరకు వంద శాతం పన్ను వసూలు చేస్తామని ఎంపీడీవో శ్రీనివాస్ పేర్కొన్నారు. ఇప్పటివరకు 48 శాతం ఇంటి పన్ను వసూలైందన్నారు. ఈవో దొండ దివాకర్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

గనులపై పర్యటన

జైపూర్, ఫిబ్రవరి 21 : శ్రీరాంపూర్ డివిజన్‌లోని ఇందారంఖని 1ఏ, ఇందారం ఓపెన్‌కాస్టు గనులపై శుక్రవారం ఏఐటీయూసీ బెల్లంపల్లి రీజియన్ మైనింగ్‌స్టాఫ్ సెక్రటరీ వంగరి రాజేశ్వర్‌రావు, శ్రీరాంపూర్ ఏరియా మైనింగ్‌స్టాఫ్ ఉపాధ్యక్షుడు బాలకృష్ణ, మైనింగ్‌స్టాఫ్ సబ్‌కమిటీ పిట్ సెక్రటరీ ప్రశాంత్ ఇతర నాయకులతో కలిసి పర్యటించారు. మైనింగ్‌స్టాఫ్ ఉద్యోగులు, ఇతర కార్మికులను కలిసి స్థానికంగా ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 2016 బ్యాచ్ జేఎంఈటీల ప్రమోషన్స్, చార్జ్ అలవెన్స్, ఓసీ కౌన్సిలింగ్‌లో పాల్గొన్న ఓవర్‌మెన్లకు ఓసీ రిలీవింగ్ తదితర అంశాలపై మాట్లాడారు. ప్రశాంత్, శ్రీనివాస్‌రెడ్డి, వర్క్‌మన్ ఇన్‌స్పెక్టర్లు వెంకటేశ్, శంకరయ్య ఉన్నారు.

ఎన్నికలు సజావుగా నిర్వహించాలి

- రాష్ట్ర ఎలక్ట్రోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి
- అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులతో సమీక్ష

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

ఆసిఫాబాద్ టౌన్, ఫిబ్రవరి 21 : మెదక్-నిజామాబాద్-కరీంనగర్-ఆదిలాబాద్ నియోజకవర్గాల పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ఎలక్ట్రోల్ అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులకు సూచించారు. హైదరాబాద్ నుంచి శుక్రవారం ఇతర అదనపు ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులతో సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎలక్ట్రోరల్ అధికారి మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఈ నెల 27వ తేదీన జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల కోసం పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఎన్నికల సంఘం నిబంధనలను పకడ్బందీగా అమలు చేస్తూ ప్రవర్తనా నియమావళి ప్రకారం ఉల్లంఘనలు జరుగకుండా పర్యవేక్షించాలని తెలిపారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేశ్ దోత్రే, ఎస్పీ శ్రీనివాస్‌రావు.. అదనపు కలెక్టర్లు దీపక్ తివారీ, డేవిడ్, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, ఆర్డీవో లోకేశ్వర్ రావుతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఎన్నికల కోసం 17 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. 470 మంది ఉపాధ్యాయ ఓటర్లు, 6,137 మంది పట్టభద్రుల ఓటర్లు నమోదు చేసుకున్నారని తెలిపారు. 27వ తేదీన జరిగే పోలింగ్ ప్రక్రియలో భాగంగా అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్, సీసీ కెమెరాల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. పోలింగ్ కేంద్రాల్లో షామియానా, తాగునీరు, ఫర్నిచర్, వెలుతురు, ఫ్యాన్లు, ర్యాంప్‌లు, దివ్యాంగ ఓటర్లకు వీల్‌చైర్లు, ఇతర అన్ని సౌకర్యాలు కల్పించినట్లు వివరించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేసి, పోలింగ్ రోజున పాటించే నియమాలపై అవగాహన కల్పించడంతో పాటు, పోలింగ్ ప్రక్రియ ముగిసిన వెంటనే బ్యాలెట్ బాక్సులను బందోబస్తు మధ్య కరీంనగర్‌లోని కౌంటింగ్ కేంద్రానికి తరలించేందుకు చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడించారు. జిల్లాలో పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగేందుకు అధికారుల సమన్వయంతో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతి గౌడ్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారాం, డీటీవో రామ్ చందర్, జిల్లా సహకార శాఖ అధికారి బిక్కు, మార్కెటింగ్ అధికారి అశ్వర్ హుస్సేన్, ఎన్నికల పర్యవేక్షకుడు సునీల్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్య సాధనకు ప్రణాళికతో ముందుకెళ్లాలి

శ్రీరాంపూర్ ఓసీపీని సందర్శించిన డైరెక్టర్ (పీపీ) వెంకటేశ్వర్లు

శ్రీరాంపూర్ ఓసీపీ క్వారీలో పనిస్థలాలు పరిశీలిస్తున్న డైరెక్టర్(పీపీ) వెంకటేశ్వర్లు

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 21 : ఈ ఆర్థిక సంవత్సరం నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్య సాధనకు తగిన ప్రణాళికతో ముందుకెళ్లాలని శ్రీరాంపూర్ ఏరియా అధికారులకు డైరెక్టర్ (పీపీ) కే వెంకటేశ్వర్లు సూచించారు. శ్రీరాంపూర్ ఏరియా ఉత్పత్తిపై ముందుగా జీఎం ఆఫీస్‌లో శుక్రవారం అధికారులతో సమీక్ష నిర్వహించిన అనంతరం శ్రీరాంపూర్ ఓసీపీని సందర్శించారు. క్వారీలోకి దిగి పనిస్థలాలను జీ ఎం శ్రీనివాస్, పీవో టీ శ్రీనివాస్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. క్వారీలో ఉత్పత్తి బెంచ్‌లు పరిశీలించారు. అధికారులకు తగిన సూచనలు చేశారు. రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని, అందుకు కావాల్సిన చర్యలు తీసుకోవాలన్నారు. ఓబీ కాంట్రాక్టు సంస్థలు సీఆర్ఆర్, జీవీఆర్ యాజమాన్యం నిర్దేశించిన రోజూవారీ మట్టి తవ్వకాలు, రవాణా సాధించాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్‌వోటూ జీ ఎం సత్యనారాయణ, పీవో వెంకటేశ్వర్‌రెడ్డి, ఇన్‌చార్జి ఈఈ సాంబ శివరావు, మేనేజర్ బ్రహ్మాజీ, ఈఈ నాగరాజు, క్వాలిటీ ఇన్‌చార్జి వెంకటేశ్వర్‌రెడ్డి, సేఫ్టీ ఫీసర్ సంపత్ పాల్గొన్నారు. కాగా, జీఎం ఆఫీస్‌లో ఏఐటీయూసీ నాయకులు డైరెక్టర్‌ను ఘనంగా సన్మానించారు. ఏఐటీయూసీ అధ్యక్షుడు సీతారామయ్య, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ముస్కె సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కే బాజీ సైదా, ఉపాధ్యక్షుడు కొట్టె కిషన్‌రావు, సహాయ కార్యదర్శి కొంరయ్య, చర్చల ప్రతినిధులు, పిట్ కార్యదర్శులు పాల్గొన్నారు.

పిల్లలు, మహిళ లకు పౌష్టికాహారం అందించాలి

అంగన్‌వాడీ కేంద్రంలో రికార్డులు పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ దీపక్ తివారీ

- కుమ్రం భీం ఆసిఫాబాద్ అదనపు కలెక్టర్ దీపక్ తివారీ

ఆసిఫాబాద్ టౌన్, ఫిబ్రవరి 21 : అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పిల్లలు, గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలకు సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారం అందించాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ అదనపు కలెక్టర్ దీపక్ తివారీ అన్నారు. మండలంలోని సాలెగూడ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. రిజిస్టర్లు, నిత్యావసర సరుకులు, పరిసరాలతో పాటు, నవీకరణ పనులను పరిశీలించారు. పిల్లల మానసిక, శారీరక ఎదుగుదలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ లోపం కలిగిన పిల్లలను గుర్తించి వారికి సకాలంలో పౌష్టికాహారం, మందులు అందించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రం పరిధిలో గర్భం దాల్చిన మహిళలు సమీప ప్రభుత్వ దవాఖానలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉత్తమ వివరాలు నమోదు చేసుకొని సమయానుసారంగా పరీక్షలు చేయించుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఆసిఫాబాద్ మండలం బూరుగూడ జడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించారు. విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజనం నాణ్యత వివరాలను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారాన్ని సకాలంలో అందించాలని, విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆడెపు భాస్కర్, సీడీపీవోలో, సూపర్‌వైజర్, ఎంఈవోలో, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్ట్రక్చర్ కమిటీ సమావేశం

రెబ్బెన, ఫిబ్రవరి 21 : బెల్లంపల్లి ఏరియా గోలేటి జీఎం కార్యాలయంలో శుక్రవారం ఏఐటీయూసీ యూనియన్, ఏరియా అధికారులతో స్ట్రక్చర్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఇందులో పలు అంశాలు, సమస్యల పరిష్కారానికి యాజమాన్యం సానుకూలంగా స్పందించినట్లు బ్రాంచ్ కార్యదర్శి ఎస్ తిరుపతి తెలిపారు. ఉపాధ్యక్షుడు బయ్య మొగిలి, కమిటీ సభ్యులు జగ్గయ్య, జూపాక రాజేశ్, అనంద్, మారం శ్రీనివాస్, మారిన వెంకటేశ్వర్లు, అలవేణి సంపత్, యాజమాన్యం తరుపున ఇన్‌చార్జి జీఎం నరేందర్, ఎస్‌వోటూ జీఎం రాజమల్లు, ఏరియా ఇంజినీర్ రామనాథం, పర్సనల్ మేనేజర్ తిరుపతి, సివిల్(ఎస్ఈ) మదీనబాషా, ఫైనాన్స్ మేనేజర్ రవికుమార్, ఐఈడీ ఉజ్వల్‌కుమార్‌బెహరా, సీనీయర్ పీవో శ్రీనివాస్ తదితరులున్నారు.

నేడు టీఎన్జీవో అధ్యక్షుడి పర్యటన

హాజీపూర్, ఫిబ్రవరి 21 : అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షుడు, తెలంగాణ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్ శనివారం మంచిర్యాలలో పర్యటించనున్నట్లు మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి తెలిపారు. జిల్లాలోని టీఎన్జీవో ఉద్యోగుల సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

భక్తులతో గొడవ

రెబ్బెన, ఫిబ్రవరి 21: రెబ్బెన మండలం గంగాపూర్ గ్రామ శివారులో గల బాలాజీ వెంకటేశ్వరస్వామి ఆలయానికి వచ్చి మొక్కులు చెల్లించుకొని వంటలు చేసుకున్న భక్తులతో ఆలయ స్వీపర్ గొడవ పడిన సంఘటనకు సంబంధించిన వీడియో శుక్రవారం సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. తెలిసిన వివరాల ప్రకారం.. మొక్కుల చెల్లింపు కోసం వచ్చిన భక్తులు షెడ్డులో వంటలు చేసి, భోజనాలు చేసిన అనంతరం మంచినీటిని అందించడంతో పాటు, అక్కడి చెత్త తీయాలని స్వీపర్‌ను కోరారు. అయితే ఓ మనిషిని పెట్టి తీయిస్తానని, డబ్బు చెల్లించాలని ఆలయ స్వీపర్ అడిగాడు. స్వీపర్‌కు భక్తులకు మధ్య గొడవ జరిగింది. ఈ విషయమై ఈవో బాపిరెడ్డిని వివరణ కోరగా, భోజనం చేసిన ప్లేట్లు తీయాలని భక్తులు అడుగగా, తాను తీయను, వారే తీయాలనే విషయంలో గొడవ జరిగినట్లు తెలిపారు.

నేర నియంత్రణకు సీసీ కెమెరాలు

మందమర్రి, ఫిబ్రవరి 21 : నేర నియంత్రణకు సీసీ కెమెరాలు దోహద పడుతాయని, వాటి వల్ల ఎన్నో ఉపయోగాలున్నాయని మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి పేర్కొన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా మందమర్రి పట్టణంలోని అంగడిబజార్ ఏరియాలో కాలనీవాసులు ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఎస్ఐ రాజశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

రెబ్బెన, ఫిబ్రవరి 21 : మండల కేంద్రంలోని గౌడ్స్‌కాలనీలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ ఇమ్రాన్ శుక్రవారం తెలిపారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

మధ్యాహ్న భోజనం తనిఖీ

తాండూర్, ఫిబ్రవరి 21 : తాండూర్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తహసీల్దార్ ఇమ్రాన్‌ఖాన్, ఎంపీడీవో శ్రీనివాస్, సీఐ కుమారస్వామి, ఎస్ఐ కిరణ్‌కుమార్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వండిన కూరలు, భోజనాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని మిడ్ డే మీల్స్ నిర్వాహకులను ఆదేశించారు. భోజనం నాణ్యత, బడికి సరిపడా వసతులు ఉన్నాయా..? అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. డీటీ వీవీఆర్‌కేడీ ప్రసాద్, ఉపాధ్యాయులున్నారు.

తాగునీటి సమస్య పరిష్కరించాలి

చెన్నూర్ రూరల్, ఫిబ్రవరి 21 : మండలంలోని బావురావుపేటలోని ఆదివాసీ కాలనీలో తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని, సమస్య పరిష్కరించాలని గిరిజన సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు శుక్రవారం మంచిర్యాల అదనపు కలెక్టర్ మోతీలాల్‌కు వినతి పత్రం అందించారు. బోరు చెడిపోవడంతో మూడు నెలల నుంచి తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పంట పొలాల బోరు వద్దకు వెళ్లి, నీల్లు తెచ్చుకుంటున్నట్లు పేర్కొన్నారు. వేసవికాలం ప్రారంభమైందని, ఏ అధికారీ తాగునీటి సమస్యను పరిష్కరించడం లేదని వాపోయారు. గిరిజన సంఘం నాయకులు సిడాం సమ్మక్క, గావిడి భూదక్క, లక్ష్మి, సునీత పాల్గొన్నారు.

వేతన పెంపుపై హర్షం

రెబ్బెన, ఫిబ్రవరి 21 : సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నర్సరీల్లోని కార్మికులకు కనీస వేతనాల అమలు, సీఎంఫీఎఫ్ అమలు చేస్తూ సింగరేణి యాజమాన్యం సర్యులర్ జారీ చేయడంపై తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం తరుపున హర్షం వ్యక్తం చేస్తున్నట్లు బెల్లంపల్లి ఏరియా ఉపాధ్యక్షుడు మల్లాజు శ్రీనివాసరావు శుక్రవారం ఓ ప్రకటనలో స్పష్టం చేశారు. నర్సరీ కార్మికులు వివిధ రూపాల్లో చేసిన పోరాట ఫలితంగా ఈ హక్కు సాధించారని పేర్కొన్నారు. కార్మికులకు శుభకాంక్షలు తెలిపారు.

ఎన్నికల ఏర్పాట్ల పరిశీలన

తాండూర్, ఫిబ్రవరి 21 : ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాలను శుక్రవారం తహసీల్దార్ ఇమ్రాన్‌ఖాన్, ఎంపీడీవో శ్రీనివాస్, సీఐ కుమారస్వామి, ఎస్ఐ కిరణ్‌కుమార్ శుక్రవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు, వసతులు పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. డీటీ వీవీఆర్‌కేడీ ప్రసాద్, ఉపాధ్యాయులున్నారు.

పరిహారం అందజేత

భీమారం, ఫిబ్రవరి 21 : భీమారం మండలం దాంపూర్ శివారు ప్రాంతంలో పులి దాడిలో బర్రె మృతి చెందిన విషయం తెలిసిందే. కాగా, అందుకు సంబంధించిన పరిహారం చెక్కు(రూ.15వేలు)ను రైతు మేకల రాజేందర్‌కు మంచిర్యాల ఎఫ్ఆర్వో రాత్నాకర్ రావు శుక్రవారం అందించారు. బాధిత రైతుకు 24 గంటల్లో చెక్కు అందించినట్లు వారు తెలిపారు.

అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

నస్పూర్, ఫిబ్రవరి 21 : మంచిర్యాల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవాన్ని కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ చక్రపాణి మాట్లాడుతూ భాష భావ వినిమయానికి చక్కని సాధనమని, ఎన్ని భాషలు నేర్చుకున్నా మాతృభాషను మరువ వద్దన్నారు. తెలుగు విభాగం తెలంగాణ క్షేత్రాలు, అక్షర దర్శనం అనే అంశంపై జాతీయ సదస్సుకు మంచిర్యాల కళాశాల ఎంపికైందని తెలిపారు. వచ్చే నెల 20, 21 తేదీల్లో జాతీయ సదస్సును నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నరేందర్‌రెడ్డి, అకాడమిక్ కో ఆర్డినేటర్ గంగయ్య, స్టాఫ్ సెక్రటరీ గోపాల కృష్ణ, కుమారస్వామి, రాజయ్య, కరుణాకర్, రసూల్, కనకలక్ష్మి, త్రివేణి, మధుసూదన్, నవీన్, యాస్మిన్, విద్యార్థులు పాల్గొన్నారు.

కాగజ్‌నగర్, ఫిబ్రవరి 21 : కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాతృభాషా దినోత్సవం నిర్వహించారు. తెలుగు, హిందీ, ఇంగ్లీష్ విభాగాల ఆధ్వర్యంలో జరిగిన ఈ విద్యార్థులకు మాతృ భాష పరిరక్షణ, ప్రాధాన్యతపై అధ్యాపకులు వివరించారు. అనంతరం విద్యార్థులు మాతృభాష ప్రాధాన్యతపై పాటలు, గేయాలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కే శ్రీదేవి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ డీ లక్ష్మీనరసింహం, అకాడమిక్ కోఆర్డినేటర్ జనార్దన్, అధ్యాపకులు రాజేశ్వర్, శారద, సంతోష్, మహా లక్ష్మయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

బెల్లంపల్లి, ఫిబ్రవరి 21 : బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కాంపల్లి శంకర్, తెలుగు